ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. సరుకులు, సేవల ఎగుమతులు బడ్జెట్ లో పెరిగే అవకాశం ఉందని సర్వే పేర్కొంది.

2. రేపు లోక్ సభలో ప్రవేశపెట్టే బడ్జెట్ రానున్న ఐదేళ్లకు దిశా నిర్దేశం చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

3. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు వరద నీటి వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ ఇచ్చారు.

4. రాగల 48 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**ECONOMIC SURVEY:**

ఆర్థిక సర్వే 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిజమైన స్థూల దేశీయోత్పత్తి వృద్ధిని 6.5 నుండి 7 శాతం గా పేర్కొంది. బడ్జెట్ సమావేశాల తొలిరోజున ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. భౌగోళిక ఆర్థిక పనితీరు

అస్థిరంగా ఉన్నప్పటికీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయ వృద్ధి చోదకాలు ఆర్థిక వృద్ధికి మద్దతు ఇచ్చాయని ఆ సర్వేలో పేర్కొన్నారు. సరుకులు, సేవల ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. సాధారణ వర్షపాతం ఉంటుందని భారత వాతావరణ విభాగం అంచనా వేసిన నేపథ్యంలో, వ్యవసాయ రంగ మెరుగ్గా ఉంటుందని గ్రామీణ డిమాండ్ పునరుద్ధరణకు మద్దతు లభిస్తుందని ఆ సర్వేలో పేర్కొంది. వస్తు, సేవా పన్ను (జిఎస్‌టి) – దివాలా, దివాలా శిక్షాస్మృతి(ఐబిసి) వంటి నిర్మాణాత్మక సంస్కరణలు కూడా పరిపక్వం చెం ది, ఆశించిన ఫలితాలను అందిస్తున్నాయని కూడా ఆ సర్వేలో తెలియజేశారు. 2024 ఆర్థిక సంవత్సరంలో నిజమైన GDP.... 2020 ఆర్థిక సంవత్సరంలో కంటే 20 శాతం ఎక్కువగా ఉందని సర్వే పేర్కొంది.

NSD

PARL-PM:

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ అమృత కాలానికి చెందిందని వ్యాఖ్యనించారు. 2047 నాటికి వికసిత్ భారత్ ను సాకారం చేసే బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామన్నారు. సవాళ్లను ఎదుర్కొంటు ముందుకెళ్తున్నామన్నారు. సభలో మాట్లాడేందుకు వివిధ పార్టీల కు చెందిన సభ్యులకు అవకాశం వస్తుంద ని ప్రధానమంత్రి చెప్పారు.

NSD

RS ADJOURNED:

రాజ్యసభ రేపటికి వాయిదా పడింది. రేపు లోక్ సభలో బడ్జెట్ సమర్పించిన గంట తర్వాత రాజ్యసభ సమావేశమవుతుంది. అంతకుముందు, ఈ ఉదయం సభ ప్రజా ప్రాముఖ్యత గల అంశాలపై చర్చ జరిపింది. ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ కార్యకలాపాలు నిర్వహించింది. కాగా, సభ ఈ ఉదయం బడ్జెట్ సమావేశాల తొలి రోజున సమావేశం అయిన వెంటనే ఛైర్మన్

జగదీప్ ధన్కడ్ మాట్లాడుతూ.... పార్లమెంట్ సంప్రదాయాల ప్రకారం చర్చలు, వాగ్వాదాల్లో ప్రమాణాలు పాటించాలని పార్లమెంట్ చర్చల మహోన్నత సామసర్య వాతావరణాన్ని కాపాడి ప్రజలకు ఒక ఉదాహరణగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని ఛైర్మన్ సభ్యులను కోరారు.

NSD

PONGULETI:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పెద్దవాగు ప్రాజెక్ట్ ను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పెద్దవాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు సాధ్యమైనంత తొందరగా సాగునీరును ఎలా అందించాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మొన్న పెద్దవాగు ప్రాజెక్టు గేట్లు ఎత్తడం వల్ల నష్టపోయిన అందరినీ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు , ఇతర అత్యవసర పనులు చేపట్టేందుకు 8.5 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ఇసుక మేటలు తీసేందుకు ఒక్కో ఎకరాకు 10 వేల రూపాయలిస్తూ.. నష్టపోయిన రైతులకు వరి, పత్తి విత్తనాలు ఉచితంగా పంపిణీ చేస్తామని శ్రీనివాస రెడ్డి అన్నారు . పెద్దవాగు ప్రాజెక్టు క్యాచింగ్ ఏరియాలో ఆక్రమణలు తొలగించి.. పూర్తిస్థాయిలో సర్వేలు చేయాలని రెవెన్యూ, నీటిపారుదల శాఖలను మంత్రి ఆదేశించారు.

PTC, Bhadradri Kothagudem

**జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్**

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సహకరించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని , దానిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి చెప్పారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద మూసీలో మురికి నీటి శుద్ధి పనులకు 4 వేల కోట్లు

రూపాయలు , గోదావరి నది జలాలను ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్‌లతో నీళ్ళు నింపే పనులకు 6 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌ను ముఖ్యమంత్రి కోరారు.

పిఎన్

CM:

తెలంగాణలో అమలు చేస్తున్న సబ్సిడీ వంటగ్యాస్ నిమిత్తం చమురు కంపెనీలకు ముందుగా సబ్సిడి మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించడానికి అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఈరోజు కొత్త ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలుసుకున్నారు. రాష్ట్రంలో ఐదు వందల రూపాయలకే లబ్దిదారులకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న ప్రభుత్వ పథకం గురించి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు.

PN

**317 జీవో**

పాత జిల్లాల వారీగా ఉద్యోగుల సర్వీస్ , ప్రమోషన్ అంశాలను పరిగణలోకి తీసుకొని 317 జీవోను పరిష్కరించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన 317 జీవోపై క్యాబినెట్ సబ్ కమిటీ ఈరోజు సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం లో 9 ప్రభుత్వ శాఖల పై చర్చించింది. వివిధ శాఖల అధికారులు వారి శాఖల పరంగా పూర్తి సమాచారం ఇవ్వనందున యుద్ధ ప్రాతిపదికన పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కమిటీ చైర్మన్ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.ఈ కమిటీ సమావేశంలో పలు అంశాలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు

,రాష్ట్ర మంత్రులు  శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్   తో సహా  వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
పిఎన్

WEATHER:

ఆదిలాబాద్, కుమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో రానున్న 24 గంటల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని  వాతావరణ శాఖ తెలిపింది. రాగల 48 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో  ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. కాగా, గడిచిన 24 గంటల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, కామారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ఆ శాఖ పేర్కొంది.  ఇదే సమయంలో రాష్టంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వాతావరణ నివేదికలో పేర్కొన్నారు.

PN

FLOOD:

గోదావరి నీటిమట్టం ఈ మధ్యాహ్నం 2 గంటల వరకు రెండవ ప్రమాద హెచ్చరిక అయిన 48 అడుగుల ఎత్తుకు చేరిందని జిల్లా సాగునీటి శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో 46 అడుగుల ఎత్తున ఉంది. అధికారులు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ భద్రాచలం డివిజన్ లో 45 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. భద్రాచలంలో లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజల కోసం 10 శిబిరాలను ఏర్పాటు చేశారు.

PTC, BHADRADI

ADVISORY:

వర్షాకాలంలో ప్రజలు సురక్షితంగా ఉండాలని సూచిస్తూ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ ఆరోగ్య సూచనలు జారీ చేసింది. రాష్ట్ర ప్రజారోగ్య డైరెక్టర్ డా. బి రవీందర్ నాయక్ మాట్లాడుతూ        ,

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి , తేమశాతం పెరగడం వల్ల , వివిధ రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని , దోమల వల్ల కలుషిత ఆహారం, నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.

PN

AP-ASSEMBLY:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఈరోజు అమరావతిలో ప్రారంభమయ్యాయి. శాసనసభ, శాసన మండలి సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష వైఎస్సార్ సిపి సభ్యులు సభలో లేచి నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, మాకు న్యాయం చేయండి అని నినాదాలు చేశారు. కొద్ది సేపటి తర్వాత మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సిపి అధినేత వైఎస్ జగన్, మరికొంత మంది పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి సభ నుంచి వాకౌట్ చేశారు. గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే సభ రేపటికి వాయిదా పడింది.

DESK

BONALU:

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలో భాగంగా మాతంగి స్వర్ణలత ఈ ఉదయం భవిష్యవాణి వినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని , పంటలు బాగా పండుతాయని తెలిపారు. వ్యాధులు రాకుండా ప్రజలను కాపాడతానన్నారు. ఈ కార్యక్రమానికి రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు హాజరయ్యారు.

PTC, HYD

KAVITHA:

ఢిల్లీ మద్యం విధానం , CBI కేసులో బెయిల్ కోసం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ మరోసారి వాయిదా పడింది. ఈరోజు ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో విచారణ జరగగా, ఈ విచారణను కోర్టు ఆగస్టు 5 కి వాయిదా వేసింది. కాగా , 60 రోజుల కాల

పరిమితిలో,  కేంద్ర దర్యాప్తు సంస్థ పూర్తి ఛార్జ్ షీట్ దాఖలు చేయడంలో విఫలమైందని వాదిస్తూ, కవిత లీగల్ బృందం కోర్టుకు దరఖాస్తు సమర్పించింది.

DESK

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd JULY, 2024**

**SDP : HR**

**PAGE NO: 01**

**WEATHER:** Heavy rain is likely to occur at Isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet districts of Telangana during the next 24 hours. Meteorological Centre said in its daily weather report today that thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in all the districts of the State during the same period. Thunderstorm accompanied by lightning and gusty winds likely to occur at isolated places in many districts of Telangana in next 48 hours. Southwest monsoon has been active over Telangana. Heavy rainfall occurred at many places in Mulugu and at isolated places in Bhadradri Kothagudem, Hanumakonda, Kamareddy, and Karimnagar Districts during the last 24 hours. Rain occurred at most places over the State during the same period, the weather report added. PN 12

**BONALU:** Oracle Swarnalatha predicted today that State will receive good rainfall this year. Swarnalatha made this prediction during customary "Rangam" programme at the historic Ujjaini Mahankali temple in Secunderabad, part of the Lashkar Bonalu festival. She said she predicted good rains in the State this year too. Transport and BC Welfare Minister Ponnam Prabhakar was among the hundreds of devotees present at the Rangam programme. PTC/HYD 6

**ADVISORY:**The State Public Health today issued a general health advisory asking people to safeguard during monsoon and post-monsoon season. State Public Health Director Dr. B. Ravinder Nayak said due to rains across the State it may lead to falling in environmental temperature and increase in humidity act as breeding ground for various viral infections as well as mosquito, food and water borne diseases. To guard against the diseases and to fight against Malaria, Dengue and Chikungunya menance he advised people to follow a few tips like securing doors and windows with mosquito nets or screens, Dr. B Ravindar said . PN 8

**KAVITHA:** The hearing of BRS MLC Kavitha's petition for default bail in the Delhi Liquor CBI case has once again been adjourned. The proceedings took place at Delhi's Rouse Avenue Court today, with the court rescheduling the hearing to August 5. On July 8, Kavitha's legal team submitted a petition arguing that the

Central Bureau of Investigation (CBI) had failed to file a complete charge sheet within the mandated 60-day timeframe. DESK 6



**RS ADJOURN:**The Rajya Sabha has been adjourned for the day. The House will assemble tomorrow, one hour after the conclusion of presentation of General Budget in Lok Sabha. Earlier, the Upper House took up special mentions where several members raised the issues related to public importance. The House also took up the Question Hour and the Zero Hour. When the House met for the day this morning the first day of Budget session, Chairman Jagdeep Dhankhar urged members to uphold principles of discussion and debate, fostering an environment conducive to robust Parliamentary discourse and set an example before the nation. He also asked them to act in togetherness for welfare of people. NSD 9

**GOVT – DISCOMs:** Union Government has issued operational guidelines for implementation of incentives to DISCOMs under PM-Surya Ghar - Muft Bijli Yojana. The scheme was approved by the Central government in February this year, with the aim to increase the share of solar rooftop capacity and empower residential households to generate their own electricity. These guidelines will govern the implementation of the Incentives to DISCOMs component of PM - Surya Ghar- Muft Bijli Yojana. Power Minister said, the scheme has an outlay of over 75 thousand crore rupees and is to be implemented till 2026-27. NSD 8

**ECONOMIC SURVEY:** Economic Survey 2023-24 has projected a real Gross Domestic Product (GDP) growth of 6.5 to 7 per cent in Financial Year 2024-25. On the first day of the Budget Session, Union Finance Minister Nirmala Sitharman tabled the Economic Survey in the Lok Sabha. According to the survey, domestic growth drivers have supported economic growth in financial year 2023-24 despite uncertain global economic performance. The survey states that merchandise and services exports are likely to increase. It further mentions that a normal rainfall forecast by the India Meteorological Department is likely to improve agriculture sector performance and support the revival of rural demand. It also said structural reforms such as the Goods and Service Tax (GST) and the Insolvency and Bankruptcy Code (IBC) have also matured and are delivering envisaged results. The Survey mentions that the real GDP in Financial Year 2024 was 20 per cent higher than its level in Financial Year 2020, a feat that only a very few major

economies achieved, with strong possibility for robust growth in this financial year. NSD 15

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd JULY, 2024**

**SDP : HR**

**PAGE NO: 03**

**PARL- PM:**Prime Minister Narendra Modi has said that Union Budget to be presented tomorrow will set the direction for the country's next five years and will lay the foundation for fulfilling the dream of Viksit Bharat in 2047. Addressing the media outside Parliament ahead of the commencement of the Budget Session today, Modi said that people have given their verdict in the recent Lok Sabha polls and now all political parties must come together for the country for the next five years. Modi criticised the opposition parties for its alleged negative politics saying they used Parliament's time to hide their failures. The Prime Minister also urged parties to serve the county and not the agendas of political parties saying that the House is not meant for political parties but is meant for the country. NSD 10

**AP ASSEMBLY:** Andhra Pradesh Assembly budget sessions began today at Amaravati near Vijayawada. Governor Abdul Nazeer addressed members of the both Assembly and Council. As soon as governor began addressing the joint session, opposition YSRCP members started raising slogans like 'save democracy' and ‘we want justice’. The former Chief Minister,, YS Jagan Mohan Reddy along with his party MLAs sometime later, staged a walkout from the House. After the Governor’s address, the sessions were adjourned to tomorrow. DESK 7

**CM:** Chief Minister. Revanth Reddy today requested Union Minister for Petroleum and Natural Gas Hardeep Singh Puri to allow State government to pay in advance subsidy amount to Oil Marketing Companies (OMCs) towards subsidised cooking gas scheme being implemented in State. Chief Minister along with Deputy Chief Minister Mallu Bhatti Vikaramarka and Civil Supplies Minister Uttam Kumar Reddy met Hardeep Singh Puri in New Delhi. Chief Minister explained to Union Minister the State government’s scheme under which a gas cylinder is being provided to beneficiaries in the State for 500 rupees. A total of 40 lakh families are being benefited from this scheme. PN 9

**FLOOD:** The flood level of Godarvari reached second warning level 48 feet this afternoon at 2 officials informed. In morning at 7 water level touched 46 feet after that it reached the second warning level at 2 pm. Observing the weather forecast the officials took the measures and set up 45 rehabilitation centres in the Bhadrachalam division and ten setups in the temple town to evacuate people living in low lying areas. PTC/BHADARI 6

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 22nd JULY, 2024**

**SDP : HR**



**Industries:** State Industries Minister D. Sridhar Babu said Ball Beverage Packaging Pvt Ltd, which supplies aluminium cans to beer and soft drink majors will invest 700 crore rupees in Telangana. The investment will also bring direct employment to 500 people and all the necessary assistance would be provided by the State government, the Minister told the representatives of the company including the Head of Corporate Affairs Ganesan who met him. The Ball Beverage Packaging is known for manufacturing and supplying aluminium cans to the beer, soft drinks and the perfume industry.The Minister said Ball Beverages company would also be able to supply tins for bottling of Coke as the Coca Cola company was willing to set up its new bottling unit in Peddapalli district.DESK

**HEADLINES**

1. Union Finance Minister Nirmala Sitharman tabled the Economic Survey in the Lok Sabha. Survey states merchandise and services exports are likely to increase.
2. Prime Minister Narendra Modi has said that Union Budget to be presented tomorrow will set the direction for the country's next five years.
3. Chief Minister Revanth Reddy seeks cooperation from the Centre on the Musi River Development project.
4. Heavy rain is likely to occur at Isolated places in many districts of Telangana during the next 24 hours

**ORDER**

ECONOMIC SURVEY – PARL PM – RS ADJOURN – CM MUSI RIVER – JAL SHAKTHI CR PATIL -

**BREAK**

317 GO – KAVITHA – BONALU – WEATHER – FLOOD – ADVISORY -AP ASSEMBLY – GOVT DISCOMs – OTHER ITEMS IF ANY….